క్లుప్తంగా

సద్వినియోగం చేసుకోవాలి

న్యూశాయంపేట: ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని హనుమకొండ జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మేన శ్రీను తెలిపారు. మైనారిటీ సంక్షేమశాఖ సహకారంతో ఇస్లామియా ఓల్డ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఇస్లామియా కళాశాల ఆవరణలో ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా ఉన్న వంద మంది మైనారిటీ యువతీ, యువకుల కోసం ఏర్పాటు చేసిన గ్రూప్ -4 ఉచిత శిక్షణ కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. అధ్యక్షుడు సాబిర్ అహ్మద్ ఖాన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ అఫ్జల్ మొహియొద్దీన్, జాయింట్ సెక్రటరీ అహ్మద్ మొహియొద్దీన్ ఖాన్, ఉపాధ్యక్షుడు సయిద్ - ఉల్ - హసన్, ఎంఏ.మన్నన్, ఇంతేయాజ్, సాదిఖ్అలీ, హజ్ కమిటీ అధ్యక్షుడు మొహియొద్దీన్, షహబాజ్ పాల్గొన్నారు.

నష్ట పరిహారం అందించాలి

కరీమాబాద్: అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేలను వెంటనే అందించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాజన్న మాట్లాడుతూ అకాల వర్షాలతో జిల్లాలో మొక్కజొన్న, వరి, మిరప, పత్తి పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీవత్స కోటకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రతాప్‌రెడ్డి, బాలరాజు, కృష్ణ, సారంగపాణి, కోటేశ్వర్‌రావు, కృష్ణ, భద్రాజి, అక్బర్, ఆరెలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరించాలి

విద్యారణ్యపురి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నబోయిన తరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేశారు. హనుమకొండ ఏకశిల పార్కు వద్ద గత 13 రోజులుగా సమ్మె చేస్తున్న జేపీఎస్‌లకు బుధవారం సంఘీభావం తెలిపారు. విధుల్లో చేరకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని ప్రభుత్వం బెదిరించటం అప్రజాస్వామికమని వానే విమర్శించారు.

పోలీసులకు సేవా పతకాలు

మామునూరు: హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో బుధవారం 2022 పోలీస్ సేవా పతకాల ప్రదానోత్సవం జరిగింది. మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌కు చెందిన డీఎస్పీ (అసిస్టెంట్ కమాండెంట్) వేణుగోపాల్‌రెడ్డికి ఉత్తమ సేవా పథకం, ఆర్ఐ కారుకొండ దయాశీలకు అతి ఉత్కృష్ట సేవా పతకం, ఆర్ఐ ఎస్.నాగేశ్వర్‌రావు ఉత్తమ సేవా పతకం దక్కింది. ఈ మేరకు హోంమంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా వారు పతకాలను అందుకున్నారు. పతకాలు అందుకున్న ముగ్గురిని బెటాలియన్ కమాండెంట్ సింధుశర్మ అభినందించారు.

రెగ్యులరైజ్ చేయాలని ధర్నా

కేయూ క్యాంపస్: యూనివర్సిటీల బలోపేతానికి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని కుక్టా జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు క్యాంపస్‌లోని పరిపాలన భవనం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ దశాబ్దకాలంగా యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు లేవని తెలిపారు. కార్యక్రమంలో కుక్టా జేఏసీ బాధ్యులు సతీష్, మామిడి లింగయ్య, శ్రీధర్ కుమార్ లోధ్, మాదాసి కనకయ్య, సాదు రాజేష్, వెంకటగోపినాథ్, శంకరయ్య, సదాశివ్, కృష్ణ, నాగయ్య, రాజేశ్వరి, సునీత, జూల సత్య, శ్రీనివాస్, రాధిక, శిధర్, రాజు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఖిలా వరంగల్: క్రీడలతో ఒత్తిడి దూరమై మానసిక ఉల్లాసం కలుగుతుందని రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గజ్జెల రమేష్‌బాబు, కార్పొరేటర్ బైరబోయిన ఉమ అన్నారు. ఖిలా వరంగల్ పడమరకోటలోని ఏకశిల క్రీడామైదానంలో 8వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ సబ్ జూనియర్స్ బాల, బాలికల ఎంపిక క్రీడోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా రమేష్‌బాబు హాజరై కార్పొరేటర్ ఉమతో కలిసి వాలీబాల్ సబ్ జూనియర్ ఎంపిక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ మీరిపెల్లి రాజు, బీఆర్ఎస్ నేత బైరబోయిన దామోదర్ యాదవ్, అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రైలులో నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాజీపేట రూరల్: కాజీపేట జీఆర్పీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెండ్యాల - నష్కల్ రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని వ్యక్తి రైలులో నుంచి ప్రమాదవశాత్తు బుధవారం జారిపడి మృతి చెందాడు. కాజీపేట జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ కొండపాక దయాసాగర్ మాట్లాడుతూ పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించినట్లు తెలిపారు. మృతుడి వివరాలకు కాజీపేట జీఆర్పీ పోలీస్‌స్టేషన్‌లో లేదా 94932 01968 నంబర్‌లో సంప్రదించాలని దయాసాగర్ కోరారు.

నాటకరంగాన్ని కాపాడుకోవాలి

● ఆహ్వాన నాటక పోటీలు ప్రారంభం


జ్యోతిప్రజ్వలన చేస్తున్న తిరుమలయ్య


గ్రహణం నాటికలోని ఓ సన్నివేశం

హన్మకొండ కల్చరల్ : అంతరించిపోతున్న నాటకరంగాన్ని కాపాడుకోవాలని, కళాకారులను ఆదరించాలని వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక సంస్థ అధ్యక్షుడు కాజీపేట తిరుమలయ్య అన్నారు. ఐక్యవేదిక వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మూడు రోజులపాటు నిర్వహించే ఆహ్వాన నాటక పోటీలు బుధవారం రాత్రి నగరంలోని పోతన విజ్ఞానపీఠంలో ప్రారంభమయ్యాయి కాజీపేట తిరుమలయ్య జ్యోతిప్రజ్వలనం చేసి పోటీలను ప్రారంభించారు. పోటీల్లో భాగంగా ప్రముఖ కూచిపూడి గురువు వెంపటి శ్రావణి శిష్య బృందంతో జానపద నృత్య ప్రదర్శన, హైదరాబాద్ విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ వారు ప్రదర్శించిన గ్రహణం నాటకం, మిట్టపెల్లి రుద్రవేణు శిష్యబృందం ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శన, గుంటూరు వేముల ఆర్ట్స్ థియేటర్ వారి సూత్రం నాటిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో నేరెళ్ల శోభావతి, వనం లక్ష్మికాంతారావు, బోయినపెల్లి పురుషోత్తమరావు, ఎస్ఎస్ మూర్తి, శాంతి కృష్ణ , నాగపురి సంజయ్‌బాబు, మారేడోజు సదానందచారి, జీఎస్ శర్మ, జూలురు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏకశిల విద్యాసంస్థల విజయకేతనం

హన్మకొండ చౌరస్తా: పదవ తరగతి ఫలితాల్లో హనుమకొండలోని ఏకశిల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతిరెడ్డి తెలిపారు. తమ విద్యార్థులు తెలుగులో 72శాతం మంది విద్యార్థులు 10/10 జీపీఏ, హిందీలో 68శాతం 10/10 జీపీఏ, ఇంగ్లిష్‌లో 74శాతం 10/10, మ్యాథ్స్‌లో 90శాతం 10/10 జీపీఏ, సైన్స్‌లో 86శాతం 10/10, సోషల్‌లో 83శాతం 10/10 జీపీఏతో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. కార్యక్రమంలో యజమాన్యం పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి

'ఎస్ఎస్ కాన్సెప్ట్' జయభేరి


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రమేష్

నయీంనగర్: పదవ తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు విజయభేరి సృష్టించారని ఎస్ఎస్ కాన్సెప్ట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ గూడెపు రమేష్ తెలిపారు. బి.ఈశ్వర్, ఎం.సాత్విక, ఏ.పూజిత, బి.శైలజ, బి.సునీల్ 10జీపీఏ, బి.శివాత్మిక, ఇస్రాత్‌నాజ్, జి.వికాస్, పి.సాయిచరణ్ తేజ్ 9.7జీపీఏ సాధించారని వివరించారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా అభినందించారు.

'న్యూ కౌటిల్యాస్' విద్యార్థుల ప్రతిభ


అభినందిస్తున్న కోడం శ్రీధర్, సబిత

ఖిలా వరంగల్: కరీమాబాద్‌లోని న్యూ కౌటిల్యాస్ ఎస్ఏ హైస్కూల్ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి విజయ కేతనం ఎగురవేశారని యజమాన్యం ప్రకటించింది. ఎ.లక్ష్మీప్రణతి, డి.పవన్ 10/10జీపీఏ, సీహెచ్.ప్రేమనాథ్ (9.5), జి.సాహితి (9.3), ఎం.స్ఫూర్తిక (9.3) జీపీఏ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్, ప్రిన్సిపాల్ సబిత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, విజయకుమార్, గురుప్రసాద్, దయాకర్, హైమద్, రాంమూర్తి, మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ సోల్జర్ పాఠశాల ప్రతిభ


శశికుమార్

హసన్‌పర్తి: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో హసన్‌పర్తి మండల కేంద్రంలోని లిటిల్ సోల్జర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన జి.శశికుమార్ (10జీపీఏ), ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, సీహెచ్.నిత్య (9.8జీపీ) సాధించారని ప్రిన్సిపాల్ అమరేందర్‌రెడ్డి తెలిపారు. 12మంది విద్యార్థులు 9.2జీపీఏ సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రోగ్రెస్ పాఠశాల విద్యార్థుల సత్తా

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ రెడ్డికాలనీలోని ప్రోగ్రెస్ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన గౌతమ్ 10/10 జీపీఏ సాధించాడని స్కూల్ కరస్పాండెంట్ మల్లాడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అలాగే, రిషికేష్ 9.8జీపీఏ, అనుష్క, హాసిని, సిద్ధార్థ్ 9.7జీపీఏ, మరో 27మంది విద్యార్థులు 9జీపీఏ సాధించారని వివరించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ కరస్పాండెంట్ మల్లాడి ప్రభాకర్‌రెడ్డి

సత్తా చాటిన 'వెస్లీ' విద్యార్థులు

కాజీపేట: పదవ తరగతి ఫలితాల్లో కాజీపేట పట్టణం విష్ణుపురి కాలనీలోని వెస్లీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బి.చరణ్ 10/10 జీపీఏ, మరో ఐదుగురు విద్యార్థులు 9.8జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ జేపీ.రామచంద్రమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు.

'పది'లో రామన్ విద్యార్థుల హవా


ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో కరస్పాండెంట్ రాజేష్‌కుమార్, డైరెక్టర్ పురుషోత్తం, తదితరులు

హన్మకొండ: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో హనుమకొండ సుబేదారిలోని రామన్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జి.మౌక్తికారెడ్డి, టి.చందన్, ఇక్రా తౌహీద్, బి.లక్ష్మి, సారా సమ్రీన్ 10/10 గ్రేడ్ పాయింట్లు సాధించారని కరస్పాండెంట్ రాజేష్ కుమార్, డైరెక్టర్ పురుషోత్తం తెలిపారు. పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8మంది విద్యార్థులు 9.8జీపీఏ, 8మంది 9.7 గ్రేడ్ పాయింట్లు, 57మంది విద్యార్థులు 9జీపీఏ సాధించారని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్రవంతి, సుబేదారి స్కూల్ ప్రిన్సిపాల్ నళినిశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవినీతి ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి

కరీమాబాద్: దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ (ఎమ్మెస్పీ) ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంద కుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ దళితబంధు లబ్ధిదారుల నుంచి రూ.2 లక్షల నుంచి రూ.3లక్షల వరకు తీసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై సీఎం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్‌లో అందజేశారు. మహేందర్, ప్రణయ్‌దీప్, విజయ్, రాజశేఖర్, విజయ్, ముఖేష్, సుధాకర్, గోపాల్, కుమార్, సుకన్య పాల్గొన్నారు.

పదిలో ' గోల్డెన్ ఓక్' విజయఢంకా

రామన్నపేట: కొత్తవాడలోని గోల్డెన్ ఓక్ పాఠశాల విద్యార్థులు ఎస్సెస్సీ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేసినట్లు పాఠశాల చైర్మన్ గంట రవికుమార్ తెలిపారు. 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, కృషి చేసిన బోధన, బోధనేతర సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్లు శ్రీనివాస్, విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్, అకాడమిక్ కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

తూర్పు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

కాశిబుగ్గ: వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఈమేరకు 20వ డివిజన్ శాంతినగర్‌లో రూ.2 కోట్ల 60 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం, కాశిబుగ్గలోని కేవీఎస్ ఫంక్షన్ హాల్‌లో 20వ డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేందర్, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, డివిజన్ అధ్యక్షులు ఎండీ.ఇక్బాల్, సోన్ బాబు, సంతోష్, శ్రీను, సారంగపాణి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌కు జిల్లా కోర్టును తరలించాలి

వరంగల్ లీగల్: వరంగల్‌లో విధుల నిర్వహణకు తాత్కాలికంగా భవనాన్ని ఏర్పాటు చేసి, హనుమకొండ నుంచి వరంగల్‌కు కోర్టును తరలించాలని వరంగల్ బార్ అసోసియేషన్ నాయకులు కోరారు. ఈమేరకు ఎమ్మెల్యే నరేందర్‌కు వినతిపత్రం అందించారు. 33 జిల్లాలకు నూతన జిల్లా కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో వరంగల్ జిల్లా కేంద్రంలో కోర్టు నిర్మాణానికి అధికారులు స్థలాన్ని ప్రతిపాదించారు. కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌మోహన్, పి.యాకస్వామి, ఉపాధ్యక్షుడు ఆనందరావు, జాయింట్ సెక్రటరీలు శ్రీనివాస్, కవిత, సెక్రటరీలు శ్రీనివాస్, వెంకటరమణ, కోశాధికారి అమృతరావు, సభ్యులు శ్రీనివాస్, వేణుగోపాల్, పద్మావతి, అరుణ, జగదీష్, పూర్ణచందర్, శేషాచార్యులు, రమేష్ పాల్గొన్నారు.

శ్రీనివాస గురుకుల్‌లో 100శాతం ఉత్తీర్ణత


స్నేహిత (10/10)

హన్మకొండ అర్బన్: బాలసముంద్రంలో శ్రీనివాస గురుకుల్ హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు. కె.స్నేహిత(10/10), జి.అక్షిత(9.8), అక్షర(9.8), పి.శశాంత్ (9.8), మహిరాజ్(9.7), బి.మణిదీప్ (9.7), జి.సంహిత(9.7), ఆర్.సహస్ర (9.5), జి.ప్రిన్స్ రాయల్‌స్టోన్(9.3), డి.అభిరామ్(9.3), పి.అఖిల్(9.2), సీహెచ్.లక్ష్మిప్రసన్న(9.0), జి.సాకేత్‌వర్ధన్(9.0) సాధించారని యజమాన్యం వెల్లడించింది. ఈమేరకు వారిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

రోడ్డును కాపాడుకున్నాం..

రామన్నపేట: సీపీ రంగనాథ్ చొరవతో కబ్జాదారుల నుంచి 30 ఫీట్ల రోడ్డుతో పాటు రెండు ప్లాట్లను కాపాడుకున్నామని వరంగల్‌లోని సత్యనారాయణస్వామి కాలనీవాసులు తెలిపారు. తమకు న్యాయం చేసినందుకు కృతజ్ఞతగా సీపీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలోని లోటస్ నేషనల్ స్కూల్ సమీపంలో సర్వే నంబర్ 42లోని 30ఫీట్ల రోడ్డు, ఇరువైపులా ఉన్న రెండు ప్లాట్లు ఐదేళ్లుగా వివాదంలో కొనసాగుతున్నాయి. రోడ్డు, ప్లాట్లను కుసుమ సాయిప్రసాద్, కుసుమ చక్రపాణి ఆక్రమించారని తెలిపారు. ఈ విషయంపై సీపీని కలిసి వివరించగా, తమకు న్యాయం చేసినట్లు వారు వెల్లడించారు.

లూపస్ వ్యాధిపై అవగాహన


ఆర్ట్స్ కళాశాల మైదానంలో వైద్య సిబ్బంది

విద్యారణ్యపురి: లూపస్ వ్యాధిపై యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో వాకర్స్‌కు ఐఎంఏ చాప్టర్, మేధ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. ఐఎంఏ వరంగల్ చాప్టర్ బాధ్యులు డాక్టర్ వద్దిరాజు రాకేష్, డాక్టర్ సనత్‌కుమార్, డాక్టర్ అజిత్ మహ్మద్, డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న వైద్యుడు

వ్యాధిపై అవగాహన సదస్సు

నయీంనగర్: ప్రపంచ లూపస్ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా నగరంలోని ప్రభుత్వ బీఈడీ కళాశాల ఎదురుగా ఉన్న డాక్టర్ నరేష్ రుమటాలజీ హాస్పిటల్‌లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ విష్ణు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో ప్రభుత్వ స్కూళ్ల ప్రభంజనం


హాజీర

ఖిలా వరంగల్: బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. వరంగల్ రైల్వేగేట్ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో 98శాతం, మధ్యకోట ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ పాఠశాలలో 82శాతం, ఆర్యబాలుర ఉన్నత పాఠశాలలో 88శాతం, శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 55 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కుర్రెముల సాత్విక 9.7 జీపీఏ, హాజీర 9.5 జీపీఏ సాధించారు.

కుసుమ సాత్వికకు 10జీపీఏ

మామునూరు: పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో వరంగల్ శంభునిపేట దూపకుంట రోడ్డులోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల బాలికల-2 (టీఎంఆర్ఎస్) విద్యార్థి కుసుమ సాత్విక 10జీపీఏ సాధించింది. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

కాశిబుగ్గలోని ప్రభుత్వ స్కూళ్లలో..


సీహెచ్.కార్తీక్


ఎస్.రక్షిత

కాశిబుగ్గ: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కాశిబుగ్గ నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గుడిబడి) విద్యార్థులు సత్తా చాటారు. 165 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 124 మంది ఉత్తీర్ణత సాధించారని పాఠశాల హెచ్ఎం కుంట రవికుమార్ తెలిపారు. వారిలో సీహెచ్.కార్తీక్ 9.8 జీపీఏ సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలవగా, 20మంది విద్యార్థులకు 9కంటే ఎక్కువ జీపీఏ వచ్చిందని వివరించారు. 18వ డివిజన్ క్రిస్టియన్‌కాలనీలోని గ్రేన్ మార్కెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 30మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 14 మంది ఉత్తీర్ణత సాధించారని పాఠశాల హెచ్ఎం నరసింహారావు తెలిపారు. అలాగే క్రిస్టియన్‌కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 67 మంది పరీక్షలు రాయగా 35 మంది ఉత్తీర్ణత సాధించారని పాఠశాల హెచ్ఎం వెంకటయ్య తెలిపారు. 35వ డివిజన్ శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 42 మంది విద్యార్థులకు 33 మంది పాసయ్యారని హెచ్ఎం కె.శ్రీధర్ తెలిపారు. వారిలో ఎస్.రక్షిత 9.2 జీపీఏ సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచిందని పేర్కొన్నారు.

కరీమాబాద్ పాఠశాల టాపర్‌గా శివాని


శివాని

కరీమాబాద్: పదవ తరగతి ఫలితాల్లో కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని శివాని 9.5 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. పాఠశాలలో 116మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 102 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రధానోపాధ్యాయుడు రవి తెలిపారు. గతేడాది 71.4 శాతం ఫలితాలు సాధించగా ఈసారి 87.9 శాతం వచ్చినట్లు పేర్కొన్నారు.

కాజీపేట మండల టాపర్‌గా వర్షిత


వర్షిత

కాజీపేట అర్బన్: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో న్యూశాయంపేట జాగీర్ పాఠశాలకు చెందిన బల్ల వర్షిత 9.8జీపీఏ సాధించి కాజీపేట మండల టాపర్‌గా నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎంఎం.స్వామి తెలిపారు.

బట్టు గురుప్రియకు 10 జీపీఏ

కరీమాబాద్: వరంగల్ ఉర్సు గుట్ట మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్సియల్ పాఠశాల విద్యార్థిని బట్టు గురుప్రియ 10జీపీఏ సాధించింది. హనుమకొండ జిల్లా పరకాల పట్టణానికి చెందిన గురుప్రియ.. ఎంజేపీలో 8వ తరగతిలో చేరింది.

గురుకుల విద్యార్థులకు 10జీపీఏ


షేక్ అయిషా


జి.అక్షిత


ఎం.హరిణి

న్యూశాయంపేట: వరంగల్ జిల్లా పరిధిలోని రంగశాయిపేట శివారు జక్కలొద్ది వరంగల్ -1, మైనారిటీ గురుకులం విద్యార్థి ఈ.సాయిరాం పదవ తరగతి ఫలితాల్లో 10జీపీఏ సాధించింది. అలాగే హనుమకొండ జిల్లా హంటర్ రోడ్డులోని హనుమకొండ(జి)1, మైనార్టీ గురుకుల విద్యార్థినులు షేక్ అయిషా తరణమ్, జి.అక్షిత, ఎం.హరిణి 10జీపీఏ సాధించారు.

మడికొండ విద్యార్థి శ్రీనిధికి 9.3జీపీఏ


శ్రీనిధి

మడికొండ: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కాజీపేట మండలం మడికొండ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని ఎ.శ్రీనిధి 9.3 జీపీఏ సాధించింది. ఈ సందర్భంగా ఆమెను ఉపాధ్యాయులు, పలువురు అభినందించారు.

హసన్‌పర్తి మండల పరిధిలో..

హసన్‌పర్తి: మండల పరిధిలో మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలకు చెందిన కె.స్ఫూర్తి, సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన ఎస్.స్ఫూర్తి, బాలికల గురుకుల పాఠశాలకు చెందిన బి.శిరీష, హాసిని 10 జీపీఏ, హసన్‌పర్తి పాఠశాలకు చెందిన తరుణ్, ముచ్చర్ల పాఠశాలకు చెందిన నవ్య 9.7జీపీఏలు సాధించినట్లు ఎంఈఓ రాంకిషన్ తెలిపారు. సీతంపేటలో, సాంఘిక సంక్షేమ పాఠశాలలో 100శాతం, బాలికల గురుకులంలో 98శాతం, మహాత్మాజ్యోతిరావు పూలే గురుకులంలో 97శాతం, టీడబ్ల్యూఆర్ ఈఐఎస్‌లో 95శాతం, వంగపహాడ్‌లో 92శాతం, దేవన్నపేట పాఠశాలలో 90శాతం, హసన్‌పర్తి (బాలికలు)లో 87శాతం, ఎల్లాపురంలో 86 శాతం, మడిపల్లి జిల్లా పరిషత్‌లో 80శాతం, నాగారం జిల్లా పరిషత్‌లో 80శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ వివరించారు.